తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
20.01.2025 | పేజీలు : 08
Follow :

# యువోత్తేజం..

## స్థానిక ఎన్నికల్లో బరిలో దిగేందుకు యువత ఆసక్తి



**రాయికల్ జనవరి19 (జనంసాక్షి):** రాజకీయ నాయకులు ప్రజాసేవపై ఆసక్తి ఉన్నవారు దృష్టి పంచాయతీ ఎన్నికల పై పడింది. కొన్ని నెలల క్రితమే పంచా యతీ పాలకవర్గాల పదవీకాలం పూర్తవడంతో నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఎలక్షన్లు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో పోటీ చేసేందుకు రాజకీయ నాయకులు యువత ఆస్తకిగా ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా ఈసారి నిలబడాలనుకుంటున్నాను.. ఎట్లుంటదంటావ్.. అని అడుగుతూనే, ఇంకా ఎవరెవరు నిలబడుతున్నారని, ఇప్పటికే పలువురు పేర్లు వినబడుతున్నాయని, వారిలో ఎవరికి ఛాన్స్ ఉంటుందని సీక్రెట్ గా పలువురు చర్చించుకుంటున్నారు. తనకు తెలిసినంతవరకు ప్రజల్లో తన పట్ల బ్యాడ్ ఇంప్రెషన్ ఏమీ లేదని పైగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందన్న నమ్మకంతో పోటీ చేసేందుకు ముందుకు వస్తు న్నారు. లక్షలు ఖర్చయినా పర్వాలేదు కానీ టార్గెట్ సర్పంచి గిరి మాత్రం మిస్ కావద్దని పట్టుదలతో పోటీలో దిగుతున్నారు. పోటీలో ఎవరు నిలబడిన నిలబడలేకపోయినా. నేను మాత్రం పోటీలో దిగుతున్నారంటూ బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. మండలంలోని అల్లిపూర్ మేజర్ గ్రామపంచాయతీల్లో ఇప్పుడే ఈ రకమైన ట్రెండ్ జోరందుకుంది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న ఎంతోమంది యూత్, రాజకీయాల వైపు ఫోకస్ పెడుతున్నారు. ఇన్నాళ్లు రాజకీయాల్లో కొనసాగుతూ, రిజర్వేషన్ వలన ఎటువంటి అవకాశాలు రాక ఎంతోమంది వెనుకబడిపోయారు. ఇప్పుడు అవకాశం వస్తుందన్న సంతోషంతో పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ఇంకెవరు ఎవరు నిలబడుతున్నారని వివరాలను సైతం సేకరించి, బలం, బలహీనతల పై చర్చిస్తూ గెలుపోటములపై అప్పుడే లెక్కలేస్తున్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికే యూత్ చేపడుతున్న కార్యకలాపాలను చూసి కొందరు ఒకేసారిగా షాక్ కు గురవుతున్నారు. పైగా పోటీకి ఎంత ఎక్కువ మంది నిలబడితే అంతా తక్కువ ఖర్చుతో బయటపడవచ్చని ఉద్దేశంతో మరికొందరు పోటీకి దిగుతున్నారు. పోటీలో తప్పకుండా నిలబడాలని డిసైడ్ అయినవారు మాత్రం ముందుగా ఈ విషయాన్ని వారి వారి కుల సంఘాల పెద్దలకు సభ్యులకు, తెలియజేస్తూ ఆ తర్వాత ప్రముఖులను కలుస్తూ మద్దతు కూడగట్టుకునే పనిలో బిజీ అయ్యారు.

**గట్టి పోటీ తప్పదా!**

మేజర్ గ్రామపంచాయతీ అయిన అల్లిపూర్ లో ఈసారి టఫ్ ఫైట్ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా

మిగతా 2లో..



# అ'పూర్వ' సమ్మేళనం

**ముత్తారం(జనంసాక్షి):** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి 27 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు. ఆదివారం రోజున ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-1998బ్యాచ్ లో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. 27 ఏళ్ళ కాలంలో తమ మిత్రుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం కోసం సుదూర ప్రాంతాల నుండి తమ పిల్లపాపలతో వచ్చి ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఉపాధ్యాయులు హనుమంత్, వెంక టేశ్వర్లు, తూటి శ్రీనివాస్, నిమ్మతి ఆశాలు ఉప్పు స్వామి లను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు అకాల మరణం పొందిన గురువులు,విద్యార్థిని, విద్యార్థులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమ య్యారు.మెమొంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. .27సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇరుగురాళ్ల ఓదెలు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిగురు ప్రవంతి విద్యాసాగర్, విద్యార్థులు వేల్పూరి సంపత్ రావు, మద్దెల దివాకర్, గిరి వీరేందర్, అమ్ము శ్రీనివాస్,దుబాసి రమేష్,రాపెల్లి రాజయ్య,దేవేందర్ రెడ్డి,రామ్, సాగర్ గౌడ్,సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు




# హెల్మెట్ ర్యాలీ

**రుద్రంగి జనవరి 19 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం నేషనల్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు రుద్రంగి మండల కేంద్రంలో హెల్మెట్ పైన అలాగే ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ పైన అవగాహన కల్పించుట కొరకు రుద్రంగి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో యువకులు మరియు నాయకులు పాల్గొని హెల్మెట్ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కన్నెరాం,హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

**తంగళ్ళపల్లి జనవరి 19 (జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండలం, అంకిరెడ్డి పల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఆదివారం రోజున శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుండి మహిళలు కొత్త కుండలో అమ్మవారికి నైవేద్యం వండి గ్రామ దేవతకు సమర్పించేందుకు బయలుదేరారు. శివసత్తుల సిగాలతో, బైండ్ల వారి నృత్యాలు, డప్పు చప్పులతో అంగరంగ

మిగతా 2లో..



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


### తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు



సుల్తానాబాద్, జనవరి 19 ( జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా పకడ్బందీగా వ్యవహరించాలని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు లు అన్నారు. ఆదివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల జారీ, ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే ల పై గ్రామీణ , మండలం లోని నూతన రేషన్ కార్డుల కొరకు 1049 మరియు రేషన్ కార్డు కలిగి ఉండి అందులో కుటుంబ సభ్యులను పొందుపరిచేందుకు 1830 దరఖాస్తులు వచ్చాయని మొత్తము 2879 లబ్ధిదారుల జాబితా అందిందన్నారు. అర్హత కలిగి ఉండి ఆహార భద్రత కార్డుల లిస్టులో పేరు రానివారు. సంబంధిత గ్రామ పంచాయతీలో లేదా మండల పరిషత్ కార్యాలయంలో కాని దరఖాస్తు చేసుకొనవచ్చునని అర్హత కలిగి ఉన్న వారందరికీ ఆహార భద్రత కార్డులు జారీ చేయబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు అన్నారు. తమ పేరు రాలేదని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని. సంబంధిత గ్రామపంచాయతీలో దరఖాస్తు అందజేసినచో వాటన్నింటిని జిల్లా కలెక్టర్ కు మంజూరు కొరకు పంపుతామని అర్హత కలిగిన వారందరికీ ఆహార భద్రత కార్డులు మరియు ఇతర ప్రభుత్వ పథకాలు అందజేయబడతాయని కలెక్టర్ తెలిపారు అన్నారు. అనంతరం మండల పరిషత్ ఆవరణలో లబ్ధిదారులకు అందించేందుకు నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.



# ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



ఎడపల్లి, జనవరి 19 ( జనంసాక్షి ) : ఎమ్మెల్సీ కవిత ను ఆదివారం ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. నిజామాబాద్ జిల్లా ముఖ్య నాయకులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ ఇమ్రాన్, మాజీ ఎంపీటీసీ జావీద్, రాచర్ల శేఖర్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామ్, ఖాజా, సలీం, దొడ్డి శ్రీనివాస్, గైని పోచయ్య తదితరులతో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎడపల్లి,ఎమ్మెల్సీ కవిత ను ఆదివారం ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. నిజామాబాద్ జిల్లా ముఖ్య నాయకులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీని కలిసిన వారిలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉండి శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక రవీందర్ గౌడ్, పరిగె సుమన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామ్, దొడ్డి శ్రీనివాస్ తదితరులతో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల్లో మేరు కులస్థులకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

**పిట్లం,జనవరి19,(జనం సాక్షి)**
మండల కేంద్రంలో ఆదివారం ఆర్యసమాజ్ మందిరంలో మండల మేరు సంఘ సమావేశం నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు నారాయణ తెలిపారు.ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ మేరు కులస్థులకు డి గ్రూప్ నుండి, బిసి ఏ గ్రూప్ లోకి మారుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నారు.మండల స్థాయిలో మేరు కుల స్తులను బలోపేతం చేసి,మేరు కులస్తులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రంగి రమేష్,కార్యదర్శి సతీష్,పిట్లం మండల అధ్యక్షుడు కోవూరి శివకుమార్,ప్రధాన కార్యదర్శి పవన్,కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పిటిసి



**నాగిరెడ్డిపేట(జనంసాక్షి):**మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన సుభాన్రెడ్డి తల్లి వెంకటమ్మ రెండు మూడు రోజుల క్రితంచనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపారు.మరియు తాండూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి దుర్గేష్ తండ్రి సైతం చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శిం చారు.పుట్టినవారు గిట్టక తప్పదు గిట్టినవారు పుట్టక తప్పదు అని మనోధైర్యంతో ఉండి ముందుకు సాగాలని ఓదార్చారు.మాజీ జెడ్పిటిసి వెంటా ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,నాయకులు మధుసూదన్రెడ్డి,పీకే రాజు తదితరులు ఉన్నారు.

## అర్హుల ఎంపిక 21 నుంచి 23 వరకు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు ఈ నెల 21,22,23 తేదీలలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ఎసి), జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.21వ తేదీ ఉదయం 1,2,11,12,21,22,31,32,41,42 మధ్యాహ్నం 3,4,13,14,23,24,33,34,43,44 డివిజన్‌లలో 22 వ తేదీ ఉదయం 5,6,15,16,25,26,35,36,45,46 మధ్యాహ్నం 7,8,17,18, 27,28 37,38,47,48 డివిజన్‌లలో, 23వ తేదీ ఉదయం 9,19,29,39,49, మధ్యాహ్నం 10,20,30,40,50 డివిజన్‌లలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ వార్డు సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.తమపేరు, కుటుంబసభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్, చిరునామా, మొబైల్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తాం

### మండలం బిజెపి నూతన అధ్యక్షులు కందుల శ్రీనివాస్



**సుల్తానాబాద్,జనవరి 19(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సర్పంచ్ , ఎంపీటీసీ, కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకొని విజయం సాధి స్తామని మండల బిజెపి నూతన అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన మనకి బాత్,కార్యక్రమం సుల్తానాబాద్ పట్టణం ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జరిగింది, అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం 2024 లో భాగంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వం చేయడం జరిగిందని అన్నారు.పెద్ద మొత్తంలో క్రియాశీలక సభ్యత్వం జరిగిందన్నారు.సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు కార్యకర్తలందరికీ కందుల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని అందరిని కలుపుకుని పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీనివాసు ను నాయకులు కార్యకర్తలు ఘనంగా శాలువాతోసన్మానించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి, కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, పెరక రమేష్,మెండే శంకరయ్య, నర్సింగో జు రమేష్,కొమ్మిడ్డి కుమార్ రెడ్డి,వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్,రామ్ రెడ్డి, పొన్నం మనికాంత్ ,కుమార్, బాలకృష్ణ, దాసరి వెంకటేష్, రాజు,పొలం వేణు వెంకటేష్, మనోహర్, ముత్యాల రాజు, దశరథం తదితరులు పాల్గొన్నారు.



## పీఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక పరశురామ్‌నగర్‌లో నివాసముంటున్న దాసరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయగా.. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి కుటుం బానికి పిఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆది వారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెంద్రు డిలైట్, ఉపాధ్యక్షులు పెంద్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్ కుమార్, కోశాధికారి పెంద్రు జీవన్, స్వచ్ఛంద కార్యకర్తలు సుజాత, రాజమణి, ప్రసన్న, సుమంత్, రమేష్, శ్యామ్, మోజేస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రతి ఒక్కరూ పోటీ చేసేందుకు ముందుకు వస్తుండడంతో పార్టీలకతీతంగా జరిగే ఎన్నికలైనప్పటికీ ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో నాయకులు పోటీ చేసే అవకాశం మరియు బిజెపి, బిఆర్ఎస్, పోటీ చేసే అవకాశం ఉంటుందని గ్రామ స్థానికులు చర్చించుకుంటున్నారు .

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

వైభవంగా గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి ఆలయానికి గ్రామ ప్రజలు పిల్లాపాపలతో ఆలయానికి చేరుకున్నారు. పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఎంతో భక్తిశ్రద్ధల నడుమ బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రజల సమస్యల కోసం కాంగ్రెస్ నాయకుల పల్లెనిద్ర



**నాగిరెడ్డిపేట్(జనంసాక్షి):**
మండలంలోని మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు విస్తృతంగా ఆయా గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాలు చేపడు తున్నారు.శనివారం రాత్రి మండలంలోని నాగిరెడ్డిపేట, వదలపర్తి,గోలి లింగాల,తాండూర్ గ్రామాల తోపాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పల్లెనిద్ర కార్యక్రమాన్ని మండ లంలో చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే సంక్షేమ పథకాలను వివరించి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ప్రతిపక్ష నాయకుల మాటలు పట్టి అపోహలకు గురికావద్దని,గత పది సంవత్స రాలు ప్రతిపక్ష నాయకులు ప్రజలకు చేసింది ఏంలేదని అన్నారు.మండల కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, నాగిరెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి,మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, సీనియర్ నాయకులు పర్వత్ రావు,మునిగేపల్లి సంగయ్య, కృష్ణారెడ్డి,బండ బాబు,మురళి గౌడ్,శివకుమార్,నాగేశ్వర్, సురేందర్ గౌడ్,సుధాకర్, హనుమంత్ రెడ్డి,రవి గౌడ్, మధు,వేముల సంగయ్య, ప్రభాకర్,దేవకుమార్, ఉగాది తరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలంధరూ ఏకం కావాలి

### ఎమ్మార్పీఎస్ నాయకులు

**ముస్తాబాద్ (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము బాలయ్య నల్ల నరసయ్య చాకలి రమేష్, కొమ్మట రాజు, నల్ల బాబు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలో 22 గ్రామాలలో మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ పై అవగాహన కల్పించిన కొమ్ము బాలయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాటం ఎన్ని ఒడుదుడుకులు వచ్చిన తన జాతి కోసం పనిచేస్తున్న మందకృష్ణ మాదిగ చేస్తున్న వట్టి పోరాటం ఒక్క మాదిగ జాతికే కాదు, 69 కులాలకు న్యాయం జరుగుతుంది ఎవరి వాటా వారు అనుభవించవచ్చు రేపటి భవిష్యత్ తరానికి పిల్లలకు ఎంతోగానో ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్న టువంటి మందకృష్ణ మాదిగ కొంతమంది స్వార్థపరులు పనిగట్టుకొని ఎస్సీ రిజర్వేషన్ను అడ్డు తలుగుతూ న్యాయ స్థానాన్ని తప్పుపడుతున్న స్వార్థపరులకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. హైదరాబాదులో ఫిబ్రవరి 7న భారీ ఎత్తున ఒక కుటుంబ సమేతంగా ప్రతి వ్యక్తి డప్పు గజ్జలతో తరలి వెళ్లి స్వార్థపరుల గుండెలు గుబులు అనే విధంగా డప్పు చప్పుడుతో తరిమి కొడదాంహైదరాబాద్ లో మాదిగ జాతి దే అని చాటి చెప్పే విధంగా మాదిగల అందరూ పిడికిలి బిగించి పోరుబాటకు తల్లి వెళ్లాలని పిలుపునిచ్చారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యైటింక్లయిన్ కాలని జనవరి 19 (జనంసాక్షి) :**
పట్టణంలోని సింగరేణి పాఠశాల 2002-2003సంవ త్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, కమలమనోహర్, సంతోష్ కుమార్, సుగుణల ఆధ్వర్యంలో పూర్వపు విద్యా ర్థులు నాటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రారం భించారు. నాటి ఉపాధ్యాయులను పూలమాల, శాలు వాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలలో చదివిన విద్యార్థులందరు ఒకేచోట కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఇలాగే క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని ఈ స్నేహం చిరకాలం కొనసాగే లాగా ఉండాలని అందరూ కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాశం శ్రీను, దాసం సందీప్, సయ్యద్ తాజ్‌బాబా, సాజీద్, ఆడెపు సత్యనారాయణ, ఫరహీన్ ఫాతీమా, త్రివేణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రహదారుల కోసం నిధులు మంజూరు

**బోయిన్‌పల్లి(జనంసాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల నికి చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రతిపాదనల తో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ గ్రాంట్ ద్వారా బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణం కోసం రెండు కోట్ల యాభై లక్షలు మంజూరయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు ఇప్పించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు బోయినిపల్లి మండల ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.30వేలు ఆర్థికసాయం..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గం 40వ డివిజన్ గాంధీనగర్‌లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సంతోష్ కుటుంబానికి భవిష్యత్తులో వారి పిల్లల చదువుకు అండగా ఉంటానని వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రకటించారు.అన్నట్టుగానే ఈ సంవత్సరం చదువు నిమిత్తం రూ.30వేల ఆర్థిక సాయన్ని ఆదివారం వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ అధ్యక్షులు చల్లా రవీందర్‌రెడ్డి చేతులమీదుగా మృతుడు బండారి సంతోష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్ఆర్ ఫౌండేషన్ 40వ డివిజన్ ఇంచార్జ్ సిగిరి తిరుపతి, ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అదేవిధంగా కాలనీవాసులు పాల్గొన్నారు.





## త్రిలింగ రామేశ్వర దేవాలయం అద్భుతం

### మెదక్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జితేంద్ర

**నాగిరెడ్డిపేట,జనవరి 19 (జనంసాక్షి)** మండలంలోని తాండూరు గ్రామ శివారులో మంజీరా నది తీరంలో వెలిసిన త్రిలింగ రామేశ్వర క్షేత్రం మహాద్భుతం అని, మెదక్ సీనియర్ సివిల్ జడ్జి (మెదక్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ) జితేంద్ర పేర్కొన్నారు.ఆదివారం దేవాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు అభిషేకం చేయడం జరిగినది.వారికి ఆలయ కమిటీ తరపున వేద ఆశీర్వచనాల మధ్య శాలువాతో సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ప్రత్యేకమైన దేవాలయాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని,మంజీరా న తీరంలో వెలిసిన ఇంతటి మహిమాన్వితమైన దేవాలయం దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు.ఆలయ కమిటీ తరపున వేద ఆశీస్సులతో శాలువా కప్పి సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు,పూజారి మల్లికార్జున అప్ప,సభ్యులు సంజీవులు,మోహన్ రావు, న్యాయవాది రవి,మధు, గాజుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘంలో రక్తదాన శిబిరం



**పిట్లం, జనవరి19 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘంలో జగద్గురువు నరేంద్రచార్య మహారాజ్ సంస్థానం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా అందరూ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో నరేంద్ర మహారాజ్ సంస్థాన్ సంఘం సభ్యులు,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అడ్వకేట్ రాంరెడ్డి,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,జుక్కల్ యూత్ అధ్యక్షుడు ఇమ్రోజ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో ఘనంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారమహోత్సవం

### వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణి కుంట్ల శ్రీనివాస్

**జమ్మికుంట, జనవరి 19 (జనంసాక్షి) :** జమ్మికుంట పట్టణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందుల కిషన్ హాజరై వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి తదుపరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా శ్రీనివాస్ జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి నూతన కమిటీ అధ్యక్షులుగా అయితు రమేష్, ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్, కోశాధికారిగా రేణిగుంట రాజుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన తెలిపారు. నూతన కమిటీ గా



ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వాసవి క్ల బ్ సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణిగుంట్ల రాజు తోపాటు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్, రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందే ప్రవీణ్, జాంసాని రమేష్, రావికంటి నీలకంఠం, రావికంటి మధుబాబు, జిల్లా చైర్మన్ గుండా కేదారి, జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు లంకెలపల్లి శరత్ కుమార్ తోపాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ చేలుకల తిరుపతికి తోటి విద్యార్థుల సన్మానం



**రుద్రంగి జనవరి 19 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం రుద్రంగి జిల్లా పరిషత్ హై స్కూల్లో 1987=88 సంవత్సరంలో 10వ తరగతి చదివినటువంటి బాల్య మిత్రులు అందరూ కలిసి, రాజన్న సిరిసిల్ల రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన తోటి పూర్వ విద్యార్థి చెలుకల తిరుపతి, చందుర్తి మరియు రుద్రంగి రెండు మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడిన సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమతోపాటు చదువుకున్న తోటి పూర్వ విద్యార్థి రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమింపబడిన చేలుకల తిరుపతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే శాలువాతో ఘనంగా సన్మానించామని తెలిపారు. మాతోపాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కావడం ఎంతో గర్వకారణమని రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు రావాలని తోటి స్నేహితులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్ర బృందం శ్రీమతి వై. శ్రీవాణి, నల్ల నాగిరెడ్డి, కే.నాగేశ్వరరావు, డి.శంకర్, ఎం.చక్రవర్తి,టీ.చంద్రశేఖర్, ఏ.రవిందర్, పి.శ్రీనివాస్, టీ.గంగాధర్ ఎస్.రమేష్, పి.రవి, పి.అశోక్,బి.గంగాధర్, డీ.రవి, కె.ఆంజనేయులు, ఎస్.లక్ష్మిరాజం, కె.శంకర్, ఎం. కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలిలు అన్ని రంగాల్లో రాణించాలి

**రాయికల్ జనవరి 19(జనం సాక్షి):** పద్మశాలిలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు అన్నారు. రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఆవరణలో ఆదివారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమకం జక్కుల చంద్రశేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు పద్మశాలి వంశ వృక్షం గురించి వివరించారు. సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, యువజన సంఘం అధ్యక్షుడు సామల సతీష్, కార్యదర్శులు మామిడాల లక్ష్మీనారాయణ, ఆడెపు రాజీవ్, మ్యాకల రమేష్, శ్రీరాముల సత్యనారాయణ, కోశాధికారి చిలువేరి నర్సయ్య, ఉపాధ్యక్షులు సింగని సతీష్, కార్యదర్శి అనుమల్ల చంద్రతేజ, ప్రెస్ క్లబ్ జేపీసీ ప్రధానకార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మచ్చ శేఖర్, హనుమాన్ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్, సలహాదారులు సామల్ల గోపాల్ ఆడెపు నర్సయ్య, పోపా అధ్యక్షులు ఎలిగేటి రాజా కిషోర్, కార్యదర్శి గుట్ట సత్యనారాయణ, అష్టమవాడ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం క్షేమం కోసం ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించాలి : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి) :** ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని కొత్త బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా,కొత్త చేరువు, చంద్రంపేట,అంబేద్కర్ చౌరస్తా,గాంధీ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భావించవద్దని, అలసత్వం



వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు.వాహనదారులు జరిమానాలు పడ్డాయని అనుకోకుండా వుండాలంటే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది.

కావున, ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలన్నారు.జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ, వీరప్రసాద్,ఆర్ఐ రమేష్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది,పట్టణ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**పిట్లం,జనవరి19,(జనంసాక్షి)** మండల కేంద్రంలో గల ఆర్య సమాజ మందిరంలో కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పద్మశాలి మండల అధ్యక్షుడు సన్నపుల మధు మాట్లాడుతూ కాలమాని మనిషి జీవితంలో ఎంతో అవసరమని అన్నారు.ఉదయం లేవగానే క్యాలెండర్లో తిథి,వార నక్షత్రాలు చూసి దైనందిన కార్యక్రమాలు మనిషి నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుర్రపు బాల్ రాజ్,చుక్కలతీర్థం రాములు, గుర్రపు విట్టల్,రాంమోహన్,పట్టణ సెక్రటరీ శ్రీను,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పసుల రామ్మూర్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ముత్తారం జనవరి 19 (జనంసాక్షి) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఎస్పీ పెదపల్లి జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ,ముత్తారం మండల ఇంచార్జ్ పొట్ల రమేష్ కలసి ఆదివారం రోజున ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కోసం మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ అని వ్యవస్థను స్థాపించి కొన్ని సంవత్సరాలు అవుతున్న మాదిగల అభివృద్ధి కోసం దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల మద్దతు మాదిగల ఉన్నదని 30 సంవత్సరాలుగా సామాజిక న్యాయం కోసం పోరాడుతుంటే మాలలు అడ్డుపడుతున్నారని అన్నారు.మందకృష్ణ మాదిగను అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చంపుతామని బెదిరింపులకు పాల్పడిన పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకులు అగ్గిమల్ల కొమురయ్య, ఎమ్మార్పీఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు కాశిపేట మదనయ్య, మంథని కళాకారుల డివిజన్ అధ్యక్షుడు ఆరెపల్లి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్య దారిసీ రామగాళ్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ఎడపల్లి, జనవరి 19 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్ కు చెందిన రజిని (48 ) మృతిచెందినట్లు ఎడపల్లి ఏఎస్ఐ ఇలియాస్ తెలిపారు. నిజామాబాద్ కు చెందిన రజిని ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన తన అక్క కూతురి జన్మదిన వేడుకలకు హాజరైంది. రాత్రి వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఉదయం తన ఇంటికి బస్సు ఎక్కేందుకు రిక్వెస్ట్ స్టాప్ వద్ద బస్సు కోసం వేచి చూస్తుండగా బోధన్ నుండి నిజామాబాద్ వెళు న్న కారు అతివేగంగా ఢీకొట్టడంతో రజిని అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.

## ముస్తాబాదు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**ముస్తాబాద్ జనవరి 19 (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ద్విచక్ర వాహన దారుల కు హెల్మెట్ మీద అవగాహన కల్పించిన ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులను ప్రతీ ఒక్క వాహన దారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలి ,మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు,మీకోసం మీ కుటుంబం సభ్యులకు జాగ్రత్తగా వాహనాలు నెమ్మదిగా వెళ్లాలి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నడపాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి,కోల కృష్ణ, ఎన్నారై జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్,వరి వెంకటేష్, నాని, కిట్టు, ఎన్ఎస్ యుఐ నాయకులు భాను, భానుచందర్ అన్ని గ్రామాల యువకుల వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ముస్తాబాద్ జనవరి 19 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండలం గూడెం జెడ్పి ఉన్నత పాఠశాలలో 1989-1990 బ్యాచి టెన్త్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. 30 సంవత్సరాల తర్వాత ఒకే చోట చేరిన పూర్వ విద్యార్థులు తమ బాల్యం నాటి పాఠశాల విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమకు గురువులు బోధించిన విద్యతో ఉన్నత విద్యలో రాణించి ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని ఇంతటి వారయ్యామని ఒకరికొకరు తమ అనుభవాలను వెలిబుచ్చారు. తమ గురువు రాంరెడ్డి తదితరులను సన్మానించారు. బాల్యం నాటి విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. పూర్వ విద్యార్థులు షేక్ మౌలానా, ఉమాపతిరావు, డాక్టర్ లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, బండ నాంపల్లి, ప్రవీణు, రాజశేఖర్, ఎస్ పద్మ, కె పద్మ, మా రేపు సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, దేవేందర్ రెడ్డి, కొమ్ము కిషన్, బిజెపి నాయకులు, చిట్టినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రెవిన్యూ సిబ్బందిని దూసించిన భూమి యజమాని..?

**ముత్తారం జనవరి 19(జనంసాక్షి ) :** మంచిర్యాల- వరంగల్ గ్రీన్ఫీల్డ్ హైవే పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది.విషయం అందరికి తెసిందే హైవే నిర్మాణానికి సేకరించిన భూముల్లో ట్రెంచ్ తవ్వకాలు పనులు చేపించడానికి వెళ్లిన ఓ రెవిన్యూ సిబ్బంది పైన ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఓ రైతు నా భూమి వద్ద ఎందుకు పనులు చేపిస్తున్నావు నీకు ఎటువంటి సంబంధం లేదు అంటూ ఆ రెవిన్యూ సిబ్బంది దూసించినట్లు మండలంలో జరుగనే ప్రచారం జరుగుతుందని తెలుస్తుంది.ఇట్టి విషయంపైన ముత్తారం తహశీల్దార్ ఆ రైతును నగదు చెల్లింపులు అయిన తరువాత హైవే నిర్మాణానికి సేకరించిన భూముల్లో ట్రెంచ్ తవ్వకాలు చేయడం జరుగుతుంది నీకు ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నత అధికారులకు గాని కోర్టు కాని వెళ్ళాలి అని పనులను అపి సిబ్బంది పైన దూసించడం సరైన పద్ధతి కాదు అని మందాలించడంతో ఆ రైతు రెవిన్యూ సిబ్బంది క్షమాపణ చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది? అంతేకాకుండా నేషనల్ గ్రీన్ ఫీల్డ్-హైవే నిర్మాణం కోసం రైతుల నుంచి సేకరించిన భూముల్లో రైతుల పట్టాదారుల తప్పులను, అనుభదారుల తప్పిదాలు ఉన్న వ్యక్తుల నుండి లక్ష రూపాయలలో వసూళ్లు చేసినట్లు జోరుగానే ప్రచారం జరుగుతుంది.రైతుల సమస్యలను ఇబ్బందులను అనసూగా తీసుకున్న ఆ వ్యక్తి తహసీల్దార్ కార్యాలయంలో మెజిస్ట్రేటివ్ ఎదుట ఎలా ఉండాలో కూడా తెలియకుండా ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నారని తహశీల్దార్ కార్యక్రమంలో జోరుగా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది.ఇట్టి విషయంపైన ఉన్నత అధికారులు చర్యలు తీకోవాలని కోరుతున్నారు



## పంచాయితీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**సాలూర, జనవరి 19 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంకు చెందిన బోధన్ ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ అల్లె లావణ్య రమేష్ ల కూతురు సమన్వి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత చలికాలంలో పంచాయతీ కార్మికులు చలి తీవ్రత వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని గ్రహించి వారికి దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. తమ కూతురు సమన్వి జన్మదినాన్ని పురస్కరించుకొని పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అల్లే లావణ్య రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సాలూర సహకార సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్ నాయకులు సోక్కం రవి, బుయ్యన్ సురేష్, గ్రామస్తులు ఉన్నారు.

## ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను స్వచ్ఛందంగా అప్పగించాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్



**తంగళ్ళపల్లి, జనవరి 19 (జనం సాక్షి) :** తంగళ్ళపల్లి మండలం, దేశాయి పల్లె గ్రామ శివారులోని 338 సర్వే నెంబర్ల లో గల 150 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆక్రమణకు గురైన స్థలంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 338 సర్వేనెంబర్ లో సుమారు 550 ఎకరాల భూమి ఉంది. దీనిలో నుండి 220 ఎకరాలు ఫారెస్ట్ భూములు ఉన్నాయి. 60 ఎకరాల భూమి రైతులు సాగు చేసుకుంటే మిగులు భూమి మొత్తం కొందరు బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకుండా %ఖు=% వారి అనుచరులకు పట్టాలు చేశారని తెలిపారు. భూమి కాస్తు చేయకుండా పట్టా పాస్ బుక్కులు తీసుకొని రైతుబంధు పొందారని, అసలైన రైతులు అధికారుల దగ్గరికి వెళ్లిన వారిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. వారి తప్పులను బేశరతుగా ఒప్పుకొని భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని లేదంటే గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ఆక్రమణలకు గురైన భూములను వెలికి తీస్తారని హెచ్చరించారు. సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇప్పించే విధంగా బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సీఎం దృష్టికి తీసుకువెళ్లి సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇప్పించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, మునిగేల రాజు, భైరనేని రాము, రాజేశ్వరరావు, పొన్నం లక్ష్మణ్ గౌడ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, భరత్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ సేవా సమితి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కరీంనగర్ బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) :** మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని హనుమాన్ నగర్, వడ్డెర బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయా ప్రాంతంలోని ప్రజలు భారీగా తరలివచ్చి ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణా చార్యులు, డాక్టర్ ఎల్. శేషశైలజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ స్వాతి , పిల్లల వైద్య నిపుణులు కే సప్త ఋషి, డాక్టర్ లికిత ఎం.ఎస్ ఈఎన్ టీ, ఆస్మా బేగం, తోట ప్రమోద్, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్, అస్మా అంజుమన్ లతోపాటు డాక్టర్ల సహాయక బృందం ఈ క్యాంప్ లో వైద్య సేవలు అందించారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి, మధుమేహం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. రక్త నమూనా సేకరించకుండానే హిమోగ్లోబిన్ పరిణామములు తెలియజేసే ఒక కొత్త పరికారము ద్వారా వివరాలు తెలియజేయడంతోపాటు, బస్తీలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారందరికీ మందులు పంపిణీ చేశారు.డాక్టర్ ఎల్.శేషా శైలజ మాట్లాడారు. ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు జీవితాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఇంటి పరిసరాలతో పాటు బస్తీ ప్రాంతాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ శిబిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాధ్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు , దావులూరి మురళీధర్, మాధవ సేవ సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి జి. మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు ఎన్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘ భవనం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడ మున్నూరు కాపు సంఘం భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అత్తినేని శ్రీనివాస్, పిట్ట ధర్మరాజు, కూసరి అనిల్, ములాసపు రాజన్న, చిట్ల శ్రీనివాస్, మాసం రమేష్, జంగిలి మహేష్, చిట్ల రవి, గంగం రెడ్డి, భారతపు మధు, కొక్కు రవి, పిట్ట రాజన్న, లైశెట్టి వెంకన్న, పిట్ట రాజేష్, పుప్పాల రెడ్డి, ఓడ్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీను



**కథలాపూర్ (జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలో ఎమ్మెల్యే ఆది శ్రీను ఆధ్వర్యంలో జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే ఆది శ్రీను మాట్లాడుతూ.. జనంసాక్షి ప్రజలకు, ప్రభుత్వాలకు, సామాన్యుడు ఆరోప్రాణంగా ఉంటుందని అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్సీ బెజ్జంకి కరుణాకర్ రావు, కథలాపూర్ మండల రిపోర్టర్ బెజ్జారపు శివరాం, కోరుట్ల 6టీవీ రిపోర్టర్ తూర్పాటి సతీష్, జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**ముత్తారం జనవరి 19(జనంసాక్షి ) :** రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు ముత్తారం మండల కేంద్రంలోని కాసార్ల గడ్డ గ్రామంలో ఎస్సై గోపతి నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై గోతి నరేష్ మాట్లాడుతూ... నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్నివిధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పుట్ట మధు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. తాటి చెట్టు మీద నుంచి పడ్డ గీతకార్మికుడు వడ్లకొండ నారాయణ, ప్రమాదంలో గాయపడిన కూచన కనుకయ్య పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మిడివెల్లి శంకర్, కోల కవిత, జూలేఖ బేగం, భూత గడ్డల మల్లయ్య లు మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాడికొండ శంకర్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మ్యాకల రాజనరసయ్య వైద్యం కోసం సాయం



**ముస్తాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకల రాజనర్సయ్య గత కొన్ని నెలలుగా బ్రెయిన్‌లో ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతుండగా ఇట్టి విషయాన్ని తెలుసుకొని హాస్పటల్లో వైద్యం కోసం మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు మానవత దృక్పథంతో ఆదివారం రోజున కొప్పు ప్రభాకర్ కి 10000 ల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు గౌతమ్ రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 5లక్షల వరకు వైద్య ఖర్చులు అయ్యాయని, ఇంకా కోలుకోవడానికి దాదాపు 8 నుంచి 10లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెబుతున్నారని, ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలోని ఐసియులో చికిత్స అందుకుంటున్నాడని తెలిపారు. బాధితునికి ఇద్దరు ఆడ పిల్లలున్నారని, వారి దయనీయ స్థితిని గమనించి దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని ప్రతి ఒక్కరు ఎంతో కొంత మానవత దృక్పథంతో సహాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9989773514 మ్యాకల రాజనర్సయ్య నెంబర్‌కు సహాయం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్నారై జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ మాజీ వార్డు సభ్యుడు జంగ రాజు మాల మహానాడు మండల అధ్యక్షుడు జంగ భూమరాజు జంగ బాలకిషన్ దోసల నాగేష్ దోసల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



## ప్రమాదాల నివారణకు భద్రత నియమాలు పాటించాలి : గ్రామీణ సిఐ శ్రీనివాస్

**వేములవాడ గ్రామీణం, జనవరి 19 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలని గ్రామీణ సిఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం బైక్ ర్యాలీని గ్రామీణ సిఐ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ద్విచక్ర వాహనదారుల ప్రమాదాల నివారణకు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలిపేలా గ్రామీణ మండలంలోని వట్టెంల నుంచి ఫాజుల్ నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం తలకు గాయాలవడం వల్ల మరణించడం జరుగుతుందన్నారు. స్వీయ రక్షణతో పాటుగా కుటుంబ క్షేమం కోసం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఎస్సై మారుతి, రూరల్ పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రాజశేఖర్, సంపత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుల, జిల్లా కౌన్సిల్ సభ్యుల నియామకం

**మంథని, (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా జాతీయ,రాష్ట్ర పార్టీ సూచన మేరకు పెద్దపల్లి జిల్లాలోని మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోనీ అన్ని మండలాల అధ్యక్షులు, జిల్లా కాన్సిల్ సభ్యులను నియమిస్తూ బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న గారి భూమయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ ,మంథని మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్ , కమన్పూర్ మండల అధ్యక్షులు కొయ్యాడ సతీష్ ,రామగిరి మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్, ముత్తారం మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి, మల్హార్ రావు మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ , మహా ముత్తరం మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ,కాటారం మండల అధ్యక్షులు పాగే రంజిత్ ,మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంషెట్టి మనోజ్ ,పలిమెల మండల అధ్యక్షులు జనగామ ప్రభాకర్ మరియు జిల్లా కాన్సిల్ సభ్యులు గా మంథని పట్టణం బోగోజు శ్రీనివాస్ ,మంథని మండలం తోట మధుకర్,కామన్పూర్ మండలం జంగేపల్లి అజయ్ ,రామగిరి మండలం తోట్ల రాజు కుమార్, ముత్తారం మండలం పెయ్యాల కుమార్, మల్హార్ రావు మండలం మల్కా మోహన్ రావు, మహా ముత్తారం మండలం పిలమరి సంపత్, కాటారం మండలం బొమ్మన భాస్కర్ రెడ్డి,మహాదేవ్పూర్ మండలం ఆకుల శ్రీధర్,పలిమెలా మండలం కోయల్కర్ నిరంజన్ వీరిని మండలాల అధ్యక్షులుగా, జిల్లా కాన్సిల్ సభ్యులు గా పత్రికాముఖంగా ప్రకటించారు. అదేవిధంగా నూతనంగాఎన్నికైన మండల అధ్యక్షులు, జిల్లా కాన్సిల్ సభ్యులు లకు శుభాకాంక్షలు తెలిపారు రాబోయే రోజులలో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ,గెలుపే లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.



## మల్లికార్జున మల్లన్న స్వామి కల్యాణంలో పాల్గొన్న తులా ఉమ

**కథలాపూర్ (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల తాండ్రియాలా గ్రామంలో పసుపు - బండారి ఆభరణంగా ధరించిన కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై కొలువై ఉన్న శ్రీ మల్లికార్జున మల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మల్లికార్జున స్వామి వారిని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ మార్కెట్ కమిటీ గండ్ర గంగారావు గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బాల్క సంజీవ్ వంగ మహేందర్,మంచాల మహేష్ జీరా అజయ్ పానుగంటి భూమా గంగారాం తెడ్డు ప్రశాంత్ పానుగంటి తీరు జానీ బద్ధం శ్రీనివాస్ నల్ల బాపు రెడ్డి కాసారపు జలందర్ బైకని మధు మహిళా నాయకురాలు సురకంటి విజయ, పోలు లావణ్య తదితరులు ఉన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శంకరపట్నం జనవరి 19 జనంసాక్షి:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం హైస్కూలులో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆనాడు వారికి విద్యాబుద్ధులు చెప్పిన గురువులను గౌరవంతో విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తుల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడి తాము చదువుకున్న పాఠశాలలో కలిసి తిరిగిన అనుబంధాలను నెమరు వేసుకున్నారు. పదవ తరగతి చదివి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**కథలపూర్, జనంసాక్షి :** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం తండ్రియాల గ్రామంలో శ్రీ మేడలాంబ కేతమాంబ సహిత శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు..ఆ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు

## మారేడుపాక అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌ను ఖండించండి

**సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రాజన్న**




**గోదావరిఖని, జనంసాక్షి :** చత్తీస్‌ఘడ్ బీజాపూర్ జిల్లా పూజారి టామ్‌కేర్ మారేడుపాక అడవుల్లో బడే దామోదర్‌తో పాటు 17 మంది మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్లో కాల్చి చంపడాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖండిస్తుందని పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే.రాజన్న అన్నారు.ఆదివారం గోదావరిఖని ఐఎఫ్‌టీయు కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాజన్న మాట్లాడుతూ ఈ ఎన్కొంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.విప్లవ సంస్థలను 2026 నాటికి లేకుండా చేస్తానని మోడీ, అమిత్‌షా ప్రభుత్వం ప్రకటించిందని, చత్తీస్‌ఘడ్ లో ఇప్పటికే 265 మందిని బూటకపు కౌంటర్లలో హత్య చేసిందన్నారు.ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం బహుళజాతి సంస్థలకు ఖనిజ సంపదను అప్ప చెప్పుటకు సంపదను కొల్లగొట్టుటకు ఆ ప్రాంతాల నుండి ఆదివాసి లను ఎల్లగొట్టుటకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, పోలీస్ అధికారుల సమావేశం జరిగింది.ఇందులో సీఎంలు పోలీసుల అధికారులు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో విప్లవ సంస్థలను లేకుండా చేయాలని ప్రణాళికను రూపొందించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పాసిస్తూ ప్రభుత్వంతో కలసి ఆపరేషన్ కగార్‌లో భాగమై తెలంగాణ రాష్ట్రంలో విప్లవ సంస్థలు లేకుండ నాయకత్వాన్ని లేకుండా చేయుటకు అంతం చేయుటకు పూనుకుంది.బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూటకపు ఎన్కొంటర్లు ఆపాలన్నారు.

## భాజపా నూతన మండల అధ్యక్షుడికి సన్మానం

**బూత్ అధ్యక్షుల ఎన్నిక**



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలం బీజేపీ నూతన అధ్యక్షుడి నూతనంగా నియామకమైన మిర్యాల్కర్ బాలాజీని మరిమడ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా బూతు అధ్యక్షులను ఎన్నుకున్నారు. 218- బూత్ అధ్యక్షుడిగా మాట్లా రమేష్, 219- బూత్ అధ్యక్షుడిగా గాడ్కోల్ రాజు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేణుక, కుమ్మరి దిలీప్ కుమార్, లక్కం నారాయణ, తిక్కల రాజు, పుల్కానీ ప్రశాంత్, సకినాల సుమిత్, ఇండ్ల శ్రీనివాస్, రాయిని మణిదీపక్, మొలిలిపాలెం గణేష్‌లు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలకు గుర్తింపునివ్వాలి



**కోనరావుపేట(జనంసాక్షి):** గ్రామాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి తగిన గుర్తింపునివ్వాలని ఆర్ఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఐదరి శ్రీనివాస్ కోరారు.ఆదివారం సమావేశమైన ఆర్ఎంపీల సమస్యల గురించి మాట్లాడారు.ఇదివరకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాలను కొనసాగిస్తూసర్టిఫికెట్లు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తక్షణవైద్యసేవలకు, ప్రాథమిక చికిత్స చేస్తూ ఉపాధిని పొందుతున్నామని,అర్హత లేదంటూ తమపై దాడులు చేయడం తగదన్నారు.ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆదిశ్రీనివాసకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని. అలాగే తమ సమస్యలను,ఎదుర్కొంటున ఇబ్బందులపై అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు.నిజంగానే గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆర్ఎంపీల ద్వారా వైద్యం అందాలంటే దాడులను నివారించి, శిక్షణ ఇప్పించాలన్నారు. శిక్షణతర్వాత ఏ తరహా వైద్యం చేయాలో వివరించాలని, ఆ పరిధి దాటితేవారిపై చర్యలు తీసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపెల్లి ప్రభాకర్, సీనియర్‌ఆర్ఎ సీలు బాలరాజు, దేవానందం, సత్యం, రాములు, భాస్కర్ రెడ్డి,నర్సయ్య, శ్రీనివాస్, శంకర్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ రక్షణపై లేదు

- కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం
- ఓసీపీ-5 యాజమాన్యం తీరుపై కన్నెర్ర చేసిన గుర్తింపు సంఘం

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ-వన్ ఏరియాలోని ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తీరుపై ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కండ్లెర్ర చేశారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఓసిపి-5లో ట్రేనింగ్ లేని ఆపరేటర్ లతో వాల్వోలను నడిపించి వాల్వో ప్రమాదానికి ఓసిపి-5 అధికారులు కారణమని వారు ఆరోపించారు అదేవిధంగా టెక్నిషియన్స్ లేకుండా మజ్దూర్ లతో పనులు చేయించుతున్నారని, వారు ప్రమాదాలకు గురయితె ఎవరు బాధ్యత వహిస్తారని వారు ఓసిపి 5 యాజమాన్యాన్ని ప్రశ్నించారు.ఓసిపి-5లో అధికారుల నిర్వాకం వల్ల నిన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, ఓసిపి-5 యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇట్టి ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు.ఓసిపి-5 యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘంకు ప్రాధాన్యత ఇవ్వకుండా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రతపై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా ఇతర యూనియన్‌లతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులౌతున్నారని వారు ఆరోపించారు.ఓసిపి-5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఓసిపి-5 యాజమాన్యం పై సింగరేణి ఉన్నాతాదికారులకు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ-వన్‌లో కార్మిక కుటుంబాలకు మురికి నీటిని సరఫరా చేస్తున్నారని , కార్మిక వర్గం కష్టపడి సంస్థ కు కోట్లాది రూపాయలు లాభాలు తీసుకవస్తె కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడంలో ఆర్జీ-వన్ యాజమాన్యం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు.ఇంకా కొద్ది రోజుల్లో వేసవి కాలం వచ్చిందంటే ఇంకా ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కంపెనీ క్వార్టర్స్‌ను రిపేర్ కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి సమయం తీసుకుంటూ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు.అదేవిధంగా యూనియన్ కు మెంబర్ షిప్ కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, ఇతర యూనియన్‌లు చేసే మాటలు పట్టించుకోవద్దని వారు కోరారు.

కార్మికుల హక్కుల కోసం, సంస్థ అభివృద్ధికి ఏఐటియుసి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే.శ్రీనివాస రావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్,ఆకునూరి శంకరయ్య, గౌడిశెల నరేశ్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, కలవేణి రాజేశ్, ఏగోలపు శంకరయ్య, కొప్పుల లింగయ్య, నంది నరేశ్, సదా మల్లేష్, ఆకుల సురేష్, ఊరడి అంజయ్య, బి.కనకయ్య, జే.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.




## జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సందడి

- కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు
- రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో రాణించి పేరు తీసుకురావాలి
- అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో ఆదివారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా క్రీడలను ప్రారంభించారు.అడ్మిన్ డీసీపి మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం 24/7 విధినిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు ఈ పోటీలు రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్,కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్, అథెలిటిక్స్ క్రీడలులలో సెలక్షన్‌లు జరుగుతాయి.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్‌రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్‌కుమార్, పోలీస్ సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.